అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

పంటలకు సాగునీరందించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 12 : పంటలు ఎండిపోకుండా తక్షణమే ఆర్ ఎస్ ఘన్‌పూర్ కెనాల్ ద్వారా స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గంలోని వేలాది ఎకరా లకు సాగునీరు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటిపారుదల శాఖ అధి కారులను ఆదేశించారు. దేవాదుల ప్రాజెక్టు పురోగతి, సాగునీటి సమస్యతో ఎండుతున్న పంటల విషయమై హైదరా బాద్‌లోని జలసౌధలో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్ఎస్ కెనాల్ ద్వారా సుమారు 49వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. తానేదార్‌పల్లి, బోయినగూడెం, కోమటిగూడెం, కంచన పల్లి, శ్రీమన్నారాయణపురం, నవాబు పేట గ్రామాలను సందర్శించి సాగునీరు అందించే మార్గాలను తెలుసుకోవడంతో పాటు స్వయంగా కాల్వలను పరిశీలించా నని వివరించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కాల్వలో మట్టి కూరుకుపో యిందని, చెట్లు, తుంగ పెరిగి పలుచోట్ల సిమెంట్ లైన్ కూలిందన్నారు. స్టేషన్‌ఘ న్‌పూర్ రిజర్వాయర్ తూము వద్ద నీరు లీకై వృథాగా పోతున్నదని, అలాగే బోయి నగూడెం తూముకు షటర్లు లేకపోవ డంతో మిగతా గ్రామాలకు సాగునీటికి ఇబ్బంది నెలకొన్నందున వెంటనే పరిష్కు రించాలని కడియం కోరారు. భారీ వర్షా లతో శ్రీమన్నారాయణపురం నుంచి బాంజిపేట కాల్వలో ఇసుక మేటలు వేసి నందున వెంటనే తొలగించాలని, తూముల మధ్య పాత్‌లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అశ్వారావుపల్లి మెయిన్ కెనాల్ నెల్లుట్ల చెరువుకు దగ్గర్లో ఉన్నందున పూర్తి మర మ్మతులు చేపట్టాలన్నారు. 16ఎల్, 18ఎల్ భూ నిర్వాసితులతో మాట్లాడి వారికి నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు. నవాబుపేట రిజర్వా యర్ ముందు కుందారం ఫీడర్ చానల్ ఓటీని ఏర్పాటు చేయాలని, గండిరా మారం ఎడమ కాల్వకు అధికంగా నీటిని విడుదల చేయాలని, ఆర్ఎస్ ఘన్‌పూర్, అశ్వరావుపల్లి రిజర్వాయర్లకు నీటిని విడు దల చేయడం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చని కడియం సూచించారు. ఈ సమావేశంలో ఇంజినీర్ ఇన్ చీఫ్ నాగేందర్, సీఈ రమేశ్‌బాబు, వరంగల్ ఎస్ఈ సుధీర్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలకు నీళ్లివ్వండి

రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

బచ్చన్నపేట, మార్చి 12 : ఎండిపో తున్న పంటలను రైతులు కాపాడేందుకు వెంటనే దేవాదుల రిజర్వాయర్ల నుంచి సాగునీరు అందించాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమ ణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాల నలో ముందస్తు ప్రణాళికతో పంటలకు సాగునీరందించడంతో రైతులు ఇబ్బందు లకు గురికాలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్ అందడంలేదని, సాగునీ టిని సైతం రిజర్వాయర్ల నుంచి విడుదల చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించి, రా జకీయాలకు అతీతంగా రై తుల ప్రయోజనాలపై దృష్టి సారించాలని రమణారెడ్డి డిమాండ్ చేశా రు. లేదంటే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, మండల కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు వడ్డెపల్లి ఉ పేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మ ల్లారెడ్డి, నాయకులు బావండ్ల కృష్ణంరా జు, సిద్ధిరాంరెడ్డి, జిల్లా సందీప్, నీల రమే శ్ జావీద్, జంగడి సిద్ధులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధికి సర్కారు కృషి'

బచ్చన్నపేట, మార్చి 12: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గంగాపూ ర్, ఆలింపూర్, గోపాల్‌నగర్‌లో రూ.22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తున్నద న్నారు. ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్ కార్డున్న వారికి వంటగ్యాస్ సిలిండర్‌ను రూ.500కు, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలి పారు. మిగిలిన రెండు పథకాలను త్వర లోనే అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి నూకల బాల్‌రెడ్డి, ఎంపీ టీసీ మసూద్, కొడవటూర్ ఆలయ చైర్మన్ గాలి కృష్ణ, నాయకులు విద్యానా థ్, అల్వాల ఎలయ్య, మాజీ సర్పంచులు మాసపేట రవీందర్‌రెడ్డి, వేముల వెంకట్ గౌడ్, పిట్టల నర్సింహులు, కోడూరి మహా త్మాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆఫీసర్లకు స్వాగతం పలుకుతున్న టీఎన్‌జీవో నాయకులు

నర్సింగ్ ఆఫీసర్లకు టీఎన్‌జీవోల స్వాగతం

జనగామ రూరల్ , మార్చి 12 : జన గామ మెడికల్ కళాశాలకు కొత్తగా నియ మితులై బాధ్యతలు నిర్వర్తించేందుకు వచ్చిన నర్సింగ్ ఆఫీసర్లకు మంగళవారం కళాశాల యాజమాన్యం, టీఎన్‌జీవో యూనియన్ బాధ్యులు స్వాగతం పలి కారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు, జాక్ చైర్మన్ ఖాజాషరీఫ్ మాట్లాడుతూ జిల్లాకు 170 మంది స్టాఫ్ నర్సులను కేటాయించడం, వారికి నర్సింగ్ ఆఫీసర్లుగా నామకరణం చేయ డం శుభపరిణామమన్నారు. అంతర్జాతీ య మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కుని వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సి పాల్ గోపాల్‌రావు, హెచ్‌వోడీ మధుసూ దన్‌రావు, అనురాధ, మోక్షప్రసన్న, డీసీ హెచ్‌వో సుగుణాకర్‌రాజు, టీఎన్‌జీవో నా యకులు పెండెల శ్రీనివాస్, హఫీజ్, రా మనర్సయ్య, నదీమ్, సాజీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST PASSPORT
I, KAILASH PANDYA, S/O. PUKHRAJ PANDYA, Age: 51yrs., Occu: Business, R/o. H.No. 16-3-349, Fort Road, Railway gate, Warangal Dist., T.S., I have lost my Passport No. K2586468 on 05-03-2024 while travelling from my house to Shambunipet. In my bike, If found please cont.:
9849629992

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads Please Contact...
WARANAGAL 9182777556 9182777557
MULUGU 9182777135
HANAMKONDA 9182777563 9182777618
JAYASHANKAR BHUPALPALLY 9182777559
MAHABUBABAD 9182777554
JANGAON 9182777565

పాలకుర్తి నుంచే మళ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తా

- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్/కొడకండ్ల, మార్చి 12: అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ పాలకుర్తి నుంచే బీఆ ర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పష్టం చేశారు. మంగళవారం పాలకుర్తి, కొడకండ్లలోని బీఆర్ఎస్ కార్యాలయాల్లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లా డుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. దేవా దుల రిజర్వాయర్లలో నీళ్లున్నా పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు అందించకపోవడం బాధాకరమని ఎర్ర బెల్లి అన్నారు. పంటలకు సాగునీరు అందించడంలో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి అవగాహన లేదని, ఈ విషయంపై రైతాంగానికి ఆమె క్షమాపణ చెప్పడం సంతోషకరమన్నారు. దేవాదుల నీళ్లు రాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి బోరు బావుల నుంచి నీళ్లు రాక పంటలు ఎండిపోయాయన్నారు. పంటలు ఎండి పోయినందున ఎకరానికి రూ.20వేల పరిహారం ఇవ్వా లని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరం గల్ జిల్లాలో దేవాదుల కాల్వల నిర్మాణానికి శంకుస్థా పన చేసిన ఘ నత తనతోపాటు మాజీ మంత్రి కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావుకే దక్కిందన్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం..

కాంగ్రెస్ పాలనలో రైతులకు తీరని నష్టం జరుగుతు న్నదని, రిజర్వాయర్లలో నీళ్లున్నా పంటలకు అందించ డంలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలి పారు. స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి తనపై ఆరోపణలు చేయడం తగదన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృ ద్ధికి నిరంతం కృషి చేశానని ఆయన గుర్తు చేశారు. తాను మంజూరు చేసిన నిధులను ఆపకుండా అభివృద్ధి పను లను కొనసాగించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎఫ్ ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు వీరమనేని యాకాంతారావు, కల్వల భాస్క ర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ సర్వర్ ఖాన్, నాయకులు పాము శ్రీనివాస్, ఇమ్మడి ప్రకాశ్, కటారి పాపారావు, జర్పుల బాలునాయక్, కమ్మగాని నాగన్న, దార శంకరయ్య పాల్గొన్నారు. కొడకండ్లలో నిర్వహించిన సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ, ఎంపీపీ ధరావత్ జ్యోతి, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము, టీఎస్ఈజీఎస్ సభ్యుడు యాకయ్య పాల్గొన్నారు.

గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

'దేవాదుల' అధికారులతో

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి సమీక్ష

పంటలకు సాగునీరందిస్తామని హామీ

పాలకుర్తి రూరల్, మార్చి 12 : మండల కేంద్రంలోని మిషన్ భగీరథ కార్యాలయంలో 'దేవాదుల' అధికారులతో ఎమ్మెల్యే మామిడాల యశ స్వినీరెడ్డి మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రైతాంగానికి గోదావరి జలాల విడుదలపై కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హను మాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి సమీక్షించారు. అనంతరం మండలంలోని బోయినగూడెం వద్ద కాల్వలో ప్రవహిస్తున్న గోదావరి జలాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా యశస్వినీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి, దేవరు ప్పుల మండలాల రైతాంగానికి రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సాగునీరు అందుతుందన్నారు. పంటలు ఎండిపోకుండా నీరందిస్తామని, రైతులు ఆందోళన చెందొద్దని ఆమె హామీ ఇచ్చారు. ఈ విషయంలో నీటిపారుద లశాఖ అధికారులను అప్రమత్తం చేశామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్‌రావు, నాయకులు జాటోత్ నెహ్రూనాయక్, హనుమాండ్ల తిరుపతిరెడ్డి, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమార స్వామి, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి, ఎర్రబెల్లి రాఘవరావు, పసులాది వెంకటేశ్, దేవాదుల ఈఈ రమేశ్‌బాబు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

జనగామ చౌరస్తా, మార్చి 12 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అద నపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేశ్ కుమార్‌తో ఆయన వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. వికాస్‌రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువరించే అవకాశం ఉందన్నారు. ఓటరు నమోదు, చేర్పులు, మార్పులకు సంబంధించిన దరఖాస్తుల పరి శీలన, ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, ఎన్నికల విభాగం పర్య వేక్షకుడు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

జనగామ చౌరస్తా, మార్చి 12 : ఇంటర్ థియరీ వార్షిక పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. 10వ రోజు మంగళవారం 18పరీక్ష కేంద్రాల్లో సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్-2, ఎక నామిక్స్ పరీక్షలు నిర్వహించారు. జనరల్ విభాగంలో 3,224మంది హాజరుకావాల్సి ఉండగా 3,172మంది మాత్రమే పరీక్ష రాశారు. 52మం ది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,109మంది హాజరుకావాల్సి ఉండగా 1,062మంది పరీక్ష రాశారు. మిగతా 47మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెండు విభాగాల్లో కలిపి 97.72హాజరుశాతం నమో దైంది. దేవరుప్పుల, కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఐఈవో బైరి శ్రీనివాస్, స్టేషన్‌ఘన్‌పూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్, మోడల్ జూనియర్ కళాశాలను డీఈసీ మెంబర్లు పరిశీలించారు.

విదేశీ విద్యా నిధికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మార్చి 12 : మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి (బీసీ ఓవర్సీస్) పథకానికి జిల్లాలో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ అభ్యర్థులు వచ్చే నెల 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అభ్యర్థుల వయసు 35ఏళ్లకు మించరాదన్నారు. కుటుంబ సభ్యుల వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలన్నారు. డిగ్రీలో 60శాతం మార్కులు సాధించి టోఫె ల్/జీఆర్/ఐఈఎల్‌టీఎస్/జీ మ్యాట్/పీటీఈలో కనీస స్కోర్ కలిగి ఉండాలని తెలిపారు. కేవలం సీవోఈ/ఐ-20, వీసా ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు.

నేటి నుంచి గ్రూప్-1 శిక్షణ తరగతులు

జనగామ చౌరస్తా, మార్చి 12 : రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కేంద్రం (బీసీ స్టడీ సర్కిల్) ఆధ్వర్యంలో నేటి నుంచి జిల్లాలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తర గతులు ప్రారంభిస్తున్నట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపీవీ ప్రసాద్ తెలి పారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులకు డిగ్రీలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేసినట్లు డైరెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 0870-2571192, 040-2407118 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లాలో డీఎస్సీ ఎస్జీటీ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణనివ్వడానికి అర్హులైన వారి నుంచి దరఖా స్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ నెల 22వ తేదీలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ www.tsbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

హనుమాన్ భక్తుల మాలధారణ

పాలకుర్తి, మార్చి 12 : మండల కేంద్రంలోని పాటిమీది ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ భక్తులు మాలధారణ చేప ట్టారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించి చందనం, తమలపాకులతో అలంకరించారు. అనంతరం అర్చకుడు గంగు రఘు శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు.

బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

రేణుకా ఎల్లమ్మ తల్లికి బోనాలు

పట్నాలు వేసి మొక్కులు చెల్లించిన భక్తులు

లింగాలఘనపురం, మార్చి 12 : మండల కేంద్రంలో రేణుకాఎల్లమ్మ పండుగను దళి తులు ఘనంగా నిర్వహించారు. మూడేళ్ల క్రితం గ్రామంలో అమ్మవారి ఆలయం నిర్మిం చగా, ఏటా వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి జాగారం చేశారు. మంగళవారం ఆలయం ఎదుట భక్తులు పట్నాలు వేసి బోనాలు సమర్పిం చారు. ప్రజలందరినీ చల్లగా చూడాలని, పాడి పంటలు బాగుండేలా దీవించాలని అమ్మవా రికి మొక్కులు చెల్లించారు. నెల్లుట్లకు చెందిన బైండ్ల అంజయ్య, కళ్లెం గ్రామానికి చెందిన మనోహర్ పూజారుల నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేయించారు. గట్టగల్ల సంజీవ నివాసం నుంచి అమ్మవారికి ఘటం కుండ తీసుకొచ్చి ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమంలో కుల పెద్దలు కుంటి సాయి, గట్టగల్ల స్వామి, తూటి ప్రభాకర్, కుంటి భిక్షపతి, గట్టగల్ల శ్రీనివాస్, రాగల్ల ఎల్లయ్య, గట్టగల్ల యాదగిరి, ప్యాట నాగయ్య, యాకయ్య, గండి ఎల్లయ్య, గట్ట గల్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకిర్యాల పాఠశాలలో స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

వెంకిర్యాల పాఠశాలలో స్వయంపాలన

జనగామ రూరల్, మార్చి 12: మండలం లోని వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఈవోగా ఆదిల్, హెచ్ఎంగా విజిత, పీఈటీలుగా సాయికృష్ణ, వరుణ్‌తేజ్, ఉపాధ్యాయులుగా జాహ్నవి, వర్షిత, కావ్య, శ్రీహర్షవర్ధన్, అక్షయ, లవన్, మనిష, శ్రీజ, అటెండర్‌గా చరణ్ వ్యవహరిం చారు. తోటి విద్యార్థులకు బోధన చేసి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా హెచ్ఎం దూడల రమేశ్ మాట్లాడుతూ స్వయంపాలనతో విద్యా ర్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు.

అప్పిరెడ్డిపల్లి పాఠశాలలో..

దేవరుప్పుల : మండలంలోని అప్పిరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. హెచ్ఎంగా దండు దుర్గ, డీఈవోగా నాగచైతన్య, ఎంఈవోగా సాత్విక్, ఉపాధ్యాయులుగా సంకీర్తన, టిక్లీ, దీపిక, వేదిక, కామాక్షి, సహస్ర, సౌమ్య, అర్చన, సాత్విక, సందీప్, అర్జున్ వ్యవహరిం చారు. అనంతరం హెచ్ఎం వాంకుడోత్ బీకోజీ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ పాఠశాలలోనే రూపుదిద్దుకుంటుందన్నారు.

రైల్వేస్టేషన్‌లో స్టాల్‌ను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి

వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 12 : స్టేషన్ ఘన్ పూర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకో వాలన్నారు. రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె కేంద్రాన్ని కోరారు. కార్యక్రమంలో కాజీపేట నోడల్ ఆఫీసర్ ఎస్ ఫణికుమార్, చీఫ్ వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్ ఆర్ శ్రవణ్‌కుమార్, ఆర్‌పీఎఫ్ ఎస్సై రాజన్న, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, వీరాకుమార్, సురేశ్‌కుమార్, మల్లికార్జున్, రాజుకుమార్, బీజేపీ మండల అధ్యక్షుడు రమణకుమార్, నియోజకవర్గ కన్వీనర్ అంజి రెడ్డి, గట్టు కృష్ణ, రడపాక ప్రదీప్, శరత్, శ్రీని వాస్, మహేశ్వరి పాల్గొన్నారు.

అక్రమంగా మొరం తరలిస్తున్న వారిపై కేసు

చిల్పూరు, మార్చి 12 : మండలం లోని రాజవరంలో ప్రభుత్వ అను మతి లేకుండా మొరం తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు. రాజవరానికి చెందిన ఉడుత రాజు, కనబోయిన అశోక్, భూక్యా వెంకన్న, రాజవరం గ్రామ శివారులో అనుమతి లేకుండా మంగళవారం మొరం తరలి స్తుండగా గమనించి రెండు జేసీబీలు, ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నిందితు లపై కేసు నమోదు చేశామని ఎస్సై రాజేందర్ విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, మొరం తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వుడ్‌బాల్ పోటీల్లో

క్రీడాకారుల ప్రతిభ

మెడల్ అందుకుంటున్న బాలబోయిన సందీప్

పాలకుర్తి, మార్చి12: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఈ నెల10 నుం చి 11వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ స్థాయి సీనియర్ వుడ్ బాల్ చాంపియన్ షిప్ పోటీల్లో మండలంలోని చెన్నూరు క్రీడాకారులు ప్రతిభ చూపారు. గ్రామా నికి చెందిన కందిక ఆదర్శ్ గోల్డ్ మెడల్, బాలబో యిన సందీప్ బ్రాంజ్ మెడల్, టీమ్ గేమ్‌లో బ్రాంజ్ మెడల్ సాధించారు. రాష్ట్రానికి బహుమతు లను సాధించిన వీరిని స్థానికులు అభినందించారు.

కాల్వలోని బండరాళ్ల తొలగింపు

లింగాలఘనపురం, మార్చి 12 : స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు అశ్వరావుపల్లి కుడి కాల్వలో ఉన్న బండరాళ్లను నాగారం రైతులు మంగళవారం తొలగించారు. వివరాల్లోకి వెళ్తే... అశ్వ రావుపల్లి కుడి కాల్వ ద్వారా రైతులకు నేరుగా నీళ్లనందించేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారులతో మాట్లాడారు. ఈ కాల్వ ద్వారా లింగాలఘనపురం, నాగారం, ఏనెబావి, మాణిక్యపురం, మందోని గూడెం, కళ్లెంలోని పంట పొలాలకు యాసంగిలో సాగు నీరు అందిం చేలా ఏర్పాట్లు చేశారు. కొందరు రైతులు కాల్వలో అక్కడక్కడా బండ రాళ్లను అడ్డుగా వేస్తుండడంతో నీటి ప్రవాహం తగ్గి చివరి ఆయకట్టుకు నీరందడం లేదు. ఈ నేపథ్యంలో నాగారానికి చెందిన రైతులు కాల్వ లోని రాళ్లను తొలగించారు. దీంతో పంట పొలాలకు సాగునీరందుతుం దని పలువురు తెలిపారు. కార్యక్రమంలో రైతులు దుంబాల భాస్కర్ రెడ్డి, మేకల మురళి, దొమ్మాట సురేశ్, ఆలేటి వేణుగోపాల్‌రెడ్డి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, కేమిడి రాజు, దండు అనిల్, బడికె మధు, సానికె మహేశ్, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో కొమురయ్య

భూ వివాదాలను పరిష్కరించాలి : ఆర్డీవో

రఘునాథపల్లి, మార్చి 12 : భూ వివాదాల పరిష్కారం కోసం 'ధర ణి'లో దరఖాస్తు చేసుకున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆర్డీవో కొమురయ్య సూచించారు. ధరణి స్పెషల్ డ్రైవ్‌ను ఈ నెల 14నుంచి 17వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ నేపథ్యంలో ఆర్డీవో మంగళవారం తహసీల్ కార్యాలయాన్ని సందర్శించారు. రైతుల సమ స్యలు వివరాలు తెలుసుకుని పెండింగ్ దరఖాస్తులను ఈ నెల 14వరకు పూర్తిచేయాలని తహసీల్దార్ యుగేందర్‌ను ఆయన ఆదేశించారు. కార్య క్రమంలో ఆర్ఐలు బల